
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 17 । మార్చి । 2026

## ఎన్ఎండీసీ పునరుద్ధరణకు కృషి

- పాల్వంచ ప్లాంట్‌పై కేంద్ర మంత్రితో చర్చిస్తా
- ఎంపీ రేణుక చౌదరి



**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో:** పాల్వంచలో ఖాయిలా పడ్డ ఎన్ఎండీసీ ప్లాంట్ పునరుద్ధరణ అంశాన్ని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి దృష్టికి తీసుకెళ్లి అపాయింట్‌మెంట్ తీసుకుంటానని ఎంపీ రేణుక చౌదరి తెలిపారు.సోమవారం ఎంపీ రేణుక చౌదరి సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ జలీల్, పాల్వంచ 33వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలు నాయక్ ఆమెను కలిసి పాల్వంచలో ఉన్న ఎన్ఎండీసీ ప్లాంట్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. చాలా కాలంగా ప్లాంట్ నిర్వీర్యంగా ఉండటంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపీ మిగతా 2లో..



- కొరవడిన పారదర్శకత
- కుత్బుల్లాపూర్‌లో రాజకీయ రచ్చ
- బిఆర్ఎస్ నేతల జోక్యంపై ఆరోపణలు




## రంజాన్ కానుకల లొల్లి

- మైనారిటీల కోసం ఉద్దేశించిన కానుకలు కొందరి ఇళ్లకే పరిమితం అయ్యాయన్న విమర్శలు
- స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై పార్టీ క్యాడర్ అసంతృప్తి

**అక్షిత న్యూస్ / గాజులరామారం:** రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాల పంపిణీ కుత్బుల్లాపూర్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం అమలులో పారదర్శకత లేదని, స్థానికంగా బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కానుకలు పంపిణీ అవుతున్నాయనే ఆరోపణలు వెలువడడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సాధారణంగా ప్రభుత్వ పథకాల కింద అందించే రంజాన్ తోఫాలు అధికారికంగా ప్రజాప్రతినిధులు లేదా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పంపిణీ చేయాలి. ఎమ్మెల్యే కార్యాలయం, మసీదులు లేదా ఇతర ప్రజా వేదికల వద్ద అధికారికంగా కార్యక్రమం నిర్వహించి అర్హులైన మైనారిటీలకు అందించాల్సి ఉంటుంది. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈ విధానం పాటించబడలేదనే మిగతా 2లో..

## పక్కాగా ఫార్మర్ రిజిస్ట్రేషన్

- రైతులకు ఇబ్బందులుండొద్దు
- విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి
- వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, అక్షిత ప్రతినిధి:** రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశిం




చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరా లను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు. స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. స్టాక్ వివరాలను మిగతా 2లో..

## పట్ట పగలు భార్యపై భర్త కత్తితో దాడి... తీవ్రగాయాలు

- దాడి అనంతరం పోలీస్ స్టేషన్లో భర్త లొంగుబాటు
- ఆత్మకూర్‌లో జరిగిన ఘోర ఘటన

8 లో.






## ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

5 లో.

## చదువుతోనే ఉజ్వల భవిత

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్‌గా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు.అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించి గురుకులాన్ని టాప్‌లో నిలబెట్టాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మెనూ ప్రకారం టిఫిన్ లంచ్ పెడుతున్నారా విద్యాబోధన ఎలా ఉంది.. వసతులు సౌకర్యాలు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో..



- గురుకులాల్లో పటిష్టమైన బోధన
- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా








# రెస్టారెంట్‌లు, హోటల్‌లు వాణిజ్య సంస్థలలో తనిఖీలు

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** జిల్లాలో పౌర సరఫరాల శాఖ డి.టి.లు,అధికారులు, పోలీస్ శాఖ ఎస్. ఐ/ సి. ఐ లతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన టీమ్ లు సోమవారం బాలా నగర్,నవాబ్ పేట మండలాల్లో రెస్టారెంట్‌లు,హోటల్‌లు వాణిజ్య సంస్థలలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో బాగంగా డొమెస్టిక్ సిలిండర్ లను వాణిజ్య పరంగా వినియోగిస్తున్న వాణిజ్య సంస్థలపై 22 కేసులు నమోదు చేసి 29 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా హన్వాడ గండీడ్,ముహమ్మదా బాద్ మండలాల్లో కూడా పౌర సరఫరాల శాఖ,పోలీస్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 18 కేసులు నమోదు చేసి అక్రమంగా వినియోగిస్తున్న 24 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు గృహ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లు కొరత లేదని, సోషల్ మీడియా వాట్సప్ లో ప్రచారం చేస్తున్న వదంతులు నమ్మ వద్దని,గ్యాస్ డీలర్ దగ్గర ఆన్ లైన్,వాట్స్ అప్ ద్వారా బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

# రంజాన్ కానుకల లొల్లి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు వినిపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ప్రభుత్వం తోఫాలు కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇళ్లకు చేరి, వారి ఆధ్వర్యంలోనే పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకం అయినప్పటికీ, కొందరు గులాబీ పార్టీ నేతలు తమ అనుచరులకు మాత్రమే కానుకలు అందిస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దీంతో మైనారిటీ సమాజంలో కూడా అసంతృప్తి వ్యక్తమవుతోందని సమాచారం.

అధికారిక వ్యవస్థను పక్కన పెట్టి పార్టీ నాయకుల ద్వారా పంపిణీ జరగడం వల్ల ప్రభుత్వం తీసుకున్న మంచి కార్యక్రమం కూడా విమర్శలకు గురవుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అధికార పార్టీ నాయకత్వం సరిగా స్పందించకపోవడం పట్ల స్థానిక క్యాడర్ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమం బిఆరఎస్ నాయకుల చేతుల్లోకి వెళ్లడం పార్టీ ప్రతిష్టకు దెబ్బతీస్తుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



రానున్న కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి ప్రతికూలంగా మారవచ్చని స్థానిక నాయకులు భావిస్తున్నారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు ఇతర పార్టీల నాయకుల చేతుల్లోకి వెళ్లితే, భవిష్యత్తులో ఓటర్లను ఎలా ఎదుర్కోవాలనే ప్రశ్న క్యాడర్‌ను వేధిస్తోంది.

మొత్తంగా రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీల కోసం ప్రభుత్వం అందించిన తోఫాలు కుత్బుల్లాపూర్‌లో రాజకీయ విమర్శలకు దారి తీస్తుండగా, ఈ వ్యవహారంపై అధికారికంగా స్పందన ఏముంటుం దన్నది ఆసక్తికరంగా మారింది. స్థానిక నాయకత్వం తగిన చర్యలు తీసుకుంటుందా లేక ఈ వివాదం మరింత ముదురుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఎన్‌ఎండీసీ పునరుద్ధరణకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

రేణుక చౌదరి, ప్లాంట్ పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ అనంతరం ఢిల్లీకి రావాలని జలీల్, బాలు నాయక్‌లకు సూచిస్తూ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రితో అపాయింట్‌మెంట్ తీసుకుని సమస్యను ప్రస్తావిస్తానని తెలిపారు.

పాల్వంచలోని ఎనఎండీసీ ప్లాంట్ తిరిగి ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్లాంట్ పునరుద్ధరణ కోసం అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రేణుక చౌదరిని ఐఎన్టీయూసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ జలీల్, పాల్వంచ 33వ డివిజన్ కార్పొరేటర్ మరియు పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బానోత్ బాలు నాయక్, ఐఎన్టీయూసీ పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, యువ నాయకుడు బానోత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఫార్మర్ రిజిస్ట్రేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఖచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ, ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాల న్నారు. అన్ని విక్రయాలు ఈ – పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, రైతు లకు ఎరువుల కొరత ఏర్పడకుండా క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్ర భుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు .అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసా యాధికారి ప్రతాప్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిత

(మొదటిపేజీ తరువాయి)

అన్ని బాగున్నాయని విద్యార్థులకు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాఫ్ రూము, వాష్రూమ్స్



వంటగది స్టోర్ రూమ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో బియ్యము పప్పులు ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. సామాగ్రికి సంబంధించిన ఎక్స్పైరీ డేట్ ను తరచు చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో చేపట్టిన మోడ్రన్ కిచెన్ ఆధునికరణ పరులను పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని వసతుల కల్పన.. మెనూ ప్రకారం భోజనం కల్పించే విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని సూచించారు. గురుకులంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ సమస్త తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గురుకులంలో కోతుల బెడద ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గురుకులం అభివృద్ధి, విద్యా బోధన ఇతర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక గురుకుల ప్రిన్సిపాల్ సరిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ
# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** జిహెచ్ఎంసి పరిధి గుండ్ల పోచంపల్లిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ నూతనంగా ఎన్నుకున్న కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనారా యణ స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా కృష్ణ రెడ్డి, డైరెక్టర్లుగా ఎన్నికైన సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మేడ్చల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, మేడ్చల్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి, గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరేందర్ ముదిరాజ్, బేరి ఈశ్వర్, మేడ్చల్ మర్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సి పాటీల మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బీసీల వాటాగా
# రూ.50 వేల కోట్లు కేటాయించాలి

**బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేయాల్సిందే**



**కాశీబుగ్గ,అక్షిత న్యూస్:** కాశీబుగ్గలో విశ్వ బ్రాహ్మణ రిజర్వేషన్ పోరాట సమితి విఆర్పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎగ్గోజు రవీంద్రా చారి మాట్లాడుతూ కేంద్రం చేపట్టే జనగననలో కులగనన చేపట్టాలని, కేంద్రంలో పెండింగ్ బీసీ బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని, బీసీలపై జరుగుచున్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై అసెంబ్లీలో చర్చించి బీసీ రక్షణ చట్టాన్ని తేవాలి. లి"రాజీవ్ యువ వికాసం"కు రైతుభరోసా కు, విధ్యార్థుల ఫీజులు, స్కాలర్షిప్ బకాయిలతో పాటు బీసీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్న నేథ్యంలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు, బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో కనీసం రూ. 50 వేల కోట్ల నిధులు కేటాయించాలని, చేసిన వాగ్దానం మేరకు చట్టబద్ధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని,ప్రతి ఏడు బీసీ సంక్షేమానికి రూ!!20,000 కోట్ల నిధుల చొప్పున 5 ఏండ్లకు రూ !! లక్ష కోట్ల నిధులు కేటాయిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వార అధికారం లోకి రావడం జరిగిందని అన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పల్సర్ బైక్ దగ్ధం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో సోమవారం షార్ట్ సర్క్యూట్ తో పల్సర్ బైక్ దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వానికి మండల కేంద్రంలో ప్రయాణిస్తున్న ఒక పల్సర్ బైక్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. బైక్ నుంచి పొగలు రావడాన్ని గమనించిన వాహన దారుడు వెంటనే అప్రమత్తమై బండిని పక్కకు నిలిపి దిగిపోవ డంతో అతనికి ఎటువంటి ప్రాణా పాయం కలగలేదు.



అందరూ చూస్తుండగానే మంటలు తీవ్రంగా వ్యాపించి బైక్ పూర్తిగా కాలిపోయింది. నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఈ ఘటన జరిగినప్పటికీ, వాహనదారుడి చాకచక్యం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# నీటి సమస్య పరిష్కరించకుంటే కాళి బిందెలతో ర్యాలీ నిర్వహిస్తాం

**- మేడ్చల్‌లో ఉన్న సమస్యలపై అసెంబ్లీని ముట్టడిస్తాం**
**- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చిన్నచూపు చూస్తున్న అధికారులు**
**- మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

జిహెచ్ఎంసి పరిధి లోని మేడ్చల్, కిష్టాపూర్ – పూడూర్ డివిజన్ లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని, ఇదే పునరావృత్తం అవుతే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ హెచ్చరించారు. నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలపై సోమవారం మేడ్చల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మేడ్చల్ లో నీటి సమస్యపై ధర్నా చేయడం జరిగిందని, త్వరలోనే నీటి సమస్య పరిష్కరిస్తామని అధికారులు చెప్పినా ఇంకా ఆ సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యపై డిప్యూటీ కమిషనర్ కు, జల మండలి అధికారులకు వినతిపత్రం అందించినా ఇంతవరకు స్పందించలేదన్నారు. సామాన్య ప్రజలు నీటిని కొనలేక పోతున్నారని, నీటి సమస్యతో మేడ్చల్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నీటి సమస్యకు తోడు డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సొంత నిధులతో గ్రామాల్లో గుడ్లు, రోడ్లు వేసి అభివృద్ధి చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో లేని నీటి కష్టాలు, కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ ఆకిటి నవీన్ రెడ్డి, నాయకులు విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చిన్న చూపు**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అధికారులు చిన్నచూపు చూస్తున్నారని మేడ్చల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆవేధన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై అధికారులకు ఎమ్మెల్యేలు చెప్పుకుంటే అధికారులు స్పందించడం లేదన్నారు. మేడ్చల్ లో నీటి సమస్యపై పలు మార్లు జల మండలి అధికారులకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వినతిపత్రం అందించినా ఇంతవరకు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకు మంత్రి లేకపోవడం వల్ల సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక సమస్యలు పెండింగ్ లో ఉంటున్నాయన్నారు. ఇంచార్జ్ మంత్రులు ఉన్నారు గాని ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి ఇంతవరకు




ఇక్కడ పర్యటించిన దాకాలలు లేవన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఎన్నిసార్లు అధికారులకు చెప్పుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.

**సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం**

మేడ్చల్ లో ఉన్న నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య, వీధి దీపాల సమస్య లను పరిష్కరించకుంటే స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నేతృత్వంలో అసెంబ్లీని ముట్టడిస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. కొన్ని నెలలుగా నియోజకవర్గంలో సమస్యలు పేరుకుపోయాయని వీటిపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెల్లిన స్పందించడం లేదన్నారు. ఇలానే కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే కాళీ బిందెలతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి నేతృత్వంలో అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మేడ్చల్ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని
# 100 పడకల స్థాయికి పెంచాలి

**గాజుల ఆంజనేయులు**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**

తెలంగాణకల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను పూలమాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా ఒకరోజు సంఘీభావం లో పాల్గొంటూ ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు భావనల పెండ్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందుట లేదు ప్రతి విషయాన్నికి నల్లగొండకు హైదరాబాదుకు రాస్తున్నారు కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచాలని డాక్టర్లను నియమించాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం కోశాధికారి మునుకుంట్ల లెనిన్ పల్లె సత్యం తోర్పునూరిశ్రీనివాస్ గుండాల ప్రసాద్ కునూరు గణేష్అంతటి సత్తయ్య బావండ్లపల్లి సత్యం అంతటి నరసింహా తాళ్లపల్లి జితేందర్ గుడిసె మల్లేశం గంగాదేవి ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంను బాధితులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా ఎస్పీ నితిక పంత్...**

**కుమురం భీమ్ ఆసిఫాబాద్:** జిల్లాలోని బాధితులు, ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ నితిక పంత్ అన్నారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వారి నుండి అర్జీలు స్వీకరించారు.




బాధితుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేసారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
మంగళవారం । 17 । మార్చి । 2026




# పశువులకు గాలికుంటు నిరోధిక టీకాలను వేయించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో పశువుల యజమానులు, పశువులకు ఉచితంగా గాలికుంటు నిరోధక టీకాలను వేయించాలని కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం రోజునవాంకిడి మండలం బంభార గ్రామంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ లో భాగంగా జాతీయ వ్యాక్సినేషన్ డే కార్యక్రమానికి జిల్లా పశు వైద్యడ పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి తో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లా డుతు పశువులు,మనకు సంపద, ధనం వాటి ఆరోగ్యంపై ప్రతి రైతు దృష్టి సాధించాలన్నారు. వ్యవసాయానికి పశువులు ఎంత ఉపయోగపడతాయో వాటిని కాపాడుకోవడం కూడ మన అందరి బాధ్యత, అన్నారు. ఈ గ్రామంలో సుమారుగా 4000 పైబడి పశువులు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గాలికుంటు వ్యాధి, అంటువ్యాధి లాంటిదని వాటిని నిర్మూలించడం ధ్యేయమని తెలిపారు. జిల్లాలో 100% గాలికుంటూ నిరోధికా టీకాల కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. అనంతరం వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ సంపూర్ణత అభియాన్ -2 ఓ లో భాగంగా జాతీయ టికా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్.పి వి వ్యాక్సిన్ అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ క్యాన్సర్ వ్యాధులకు దూరంగా ఉండడానికి ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ప్రజలు, బాలికలు, సంబందిత, అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా అడుగు

**మందమర్రిలో కాస్మోటాలజీ కోర్సు ప్రారంభం**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సిసిఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) కార్యక్రమంలో భాగంగా కాస్మోటాలజీ కోర్సును సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ప్రినర్షిప్ హైదరాబాద్ వారి పర్యవేక్షణలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ కాస్మోటాలజీ కోర్సును ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ



కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, జీఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ టి. శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అశోక్ కుమార్ (జీఎంవీటీసీ అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్), కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం అపాలి
- ప్రపంచ శాంతిని పరిరక్షించాలని నాయకుల పిలుపు
- గ్యాస్ కొరత ధరల పెరుగుదలకు బీజేపీ ప్రభుత్వ విధానాలే కారణం
- సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి మండల కేంద్రంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలు,నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బీమనాథుని సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి భంగం కలిగించే విధంగా అమెరికా, ఇజ్రాయెల్ చర్యలు కొనసాగుతున్నాయని ఆందో ళన వ్యక్తం చేశారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం మోపే విధంగా గ్యాస్ ధరలను పెంచడం అన్యాయమని విమర్శించారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను ఒక్కసారిగా రూ.60 పెంచడం, సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, హాస్టళ్లు మూతపడే పరిస్థితి ఏర్పడటం వల్ల సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి, బ్లాక్ మార్కెట్‌ను



అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజ్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, మామిడి గోపి, ఎగుడ మొండి, నాయకులు రాయబారపు వేంకన్న, బండారి రాజేశం, మేరుగు రాజేశం, ఆంథోనీ దినేష్, కే దేవానంద్, దొంతుల రాజం, దాసరి జనార్దన్, ఉప్పులేటి తిరుపతి, గుమ్ముల శ్రీనివాస్, గడ్డం సంతోష్, అవుల దుర్గ ప్రసాద్, దబ్బేట అరుణ్, హమాలి కార్మికులు సంపత్, పోశం, సుమన్ పాల్గొన్నారు.



**జనాభా గణన ఫార్మేట్‌లో ఉన్న ప్రతి అంశంపై**

# అవగాహన పెంచుకోవాలి

**- కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో జరిగే ఇళ్ల గణన కార్యక్రమాన్ని పగడ్బందిగా నిర్వహించేలా జనాభా గణన ఫార్మేట్ లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రాజస్వ మండలాధికారులు, అదనపు అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏం డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి, లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఇళ్ళ గణనలో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జనాభా గణన ఫార్మేట్ లో వున్నా, ప్రతి అంశంపై అవగాహన పెంచుకొని, ఏన్యుమ రేటర్లు, సూపర్ వైజర్లు,లేవనెత్తే అంశాలపై వారికి నివృతి చేయవలసిన బాధ్యత మీ పై ఉందన్నారు. జనాభా గణన ఫార్మేట్‌ను డిజిటలైజేషన్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డిపిఓ బిక్షపతి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**పరిశుభ్రతతో అంటూ వ్యాధులకు దూరంగా ఉండవచ్చు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ మహానగర పాలక సంస్థ హనుమకొండ ప్రాంత 60వ డివిజన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లిలో డాక్టర్ తేజారెడ్డి హాస్పిటల్ చర్మ జుట్టు వ్యాధులు కాస్మటాలజీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ సాయి తేజ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి విద్యార్థులు ఒకరు దుస్తులు మరొకరు వేసుకోవడం మూలంగా విద్యార్థులకు ఎలా ఎనర్జీ రావడం



జరుగుతుందో అన్ని రుగ్మతలకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని పేర్కొన్నారు ముఖ్యంగా తామర గజ్జి నల్ల బొంగు మొటిమలు గోరు వ్యాధులు బొల్లి మచ్చలు, చుండ్రు, పేనుకొరుకుట రకరకాల వ్యాధులను పరీక్షలు చేసి విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట రవికుమార్ కందగట్ల సురేష్ రాజగోపాలచారి సరళ శ్రావణ్ దొంగరి సతీష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** రాజ్యసభ సభ్యురాలు,కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరిని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిలు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గ మధ్యలోని సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల హోటల్ 7 లో కాసేపు విరామం కోసం ఆగారు.



విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత,ఎంపీ రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి సూర్యాపేట పట్టణాభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.



## హక్కుల కోసం పోరాడితే

# అక్రమ అరెస్టులా...?

**అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ సూటి ప్రశ్న.....**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**
అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,అంగన్వాడీ సెంటర్ పై సర్పంచ్ లకు ఇచ్చిన అధికారాలు రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకు తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్న అంగన్వాడీ లపై ప్రభుత్వ నిర్భంధం ఆపాలని, ఇంట్లో ఉన్న అంగన్వాడీలను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లలో ఉంచడం ప్రభుత్వ విధానం సరికాదని అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆయన అక్రమ అరెస్టులను ఖండిశీచారు.ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.18 వేల వేతనం ఇస్తామని చెప్పారని,అప్పుడు ఇచ్చిన వాగ్దానం నేడు ఎటు పోయిందని వాపోయారు.హక్కుల సాధన కోసం పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని,గృహ నిర్భంధం, అరెస్టులను గత ప్రభుత్వంలో ఖడిశీచిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఇలా నిర్భంద పాలన చేయడం తగదన్నారు.అంగన్వాడీ కేంద్రాలపై సర్పంచ్ లకు ఇచ్చిన అధికారాలు తక్షణమే రద్దు చేయాలని,వారికి కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు.వారిపై రాజకీయ వేధింపులు ఆపాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ గ్యాస్ బిల్లు ఇవ్వాలని,ఒక్క పూట స్కూల్ కు తక్షణమే జీవో విడుదల చేయాలని,వేసవి సెలవులు ఇవ్వాలని తన డిమాండ్ లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన వారిలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి సుజాత,బంగారు పద్మ,శారద, జ్యోతి,సావిత్రి,ధార జ్యోతి తదితరులు ఉన్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

**పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పి**

**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను బాధితులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.




సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ/ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని, బాధితులు, సమస్యలు ఉన్నవారు ప్రజావాణి కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు.






# ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- **రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలి**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జహంగీర్**
- **ప్రారంభమైన సిపిఎం నిర్వహిక నిరాహార దీక్షలు**

**రామన్నపేట,అక్షిత ప్రతినిధి:**
రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్లు నిధుల కేటాయించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు ముందు ప్రారంభించడం జరిగింది. సిపిఎం మండల నాయకులు 8 మంది నిర్వహిక దీక్షలో కూర్చోగా వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లేక అశోక్ రెడ్డి పూలమాలవేసి దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక వస్తు లేక ఈ ప్రాంత ప్రజలకు ప్రజా వైద్యం అందకుండా పోతుందని అత్యవసర పరిస్థితి వస్తే దూరప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని నియోజకవర్గ కేంద్రంగా 8 మండలాల గ్రామాల ప్రజలకు 56 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు పరిమితమైన పాత భవనంలో ఎప్పుడు కోలుతుందో తెలియని ప్రమాద పంచుల్లో ఉందన్నారు. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 10 సంవత్సరాలు గడుస్తున్న ఆచరణకు నోచుకోలేదని 50 పడకల కోసం అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శిలాఫలకం వేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం నిధులు రాక దుర్భర పరిస్థితిలో ఉందని అన్నారు.ఈ ప్రభుత్వాసుపత్రి ప్రధమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది తప్ప పేదలకు వైద్యం ఉండడం లేదని వాపోయారు ప్రతిరోజు 400 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తారని రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది అన్నారు. గర్భిణీ స్త్రీలకు కనీసం స్కానింగ్ లేకపోవడంతో ప్రతిసారి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్ల రూపాయల నిధులు కేటాయించి వంద పడకల నూతన భవనం నిర్మించి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి పై స్పష్టమైన ప్రకటన చేసేదాకా నిరాహార దీక్షలకు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

**నిరవదిక నిరాహార దీక్షలో సిపిఎం నాయకులు**

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జలల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర నరసింహ చారి కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు నాగటి ఉపేందర్ వేముల సైదులు చానకొండ రాము మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఫజల్ బేగ్, నకిరేకంటి గణేష్,దండగుల రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు సంఘీభావం తెలిపారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, జంపాల అండాలు మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్,నీల అయిలయ్య, ఎండీ రషీద్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ,కూనూరు మల్లేశం,గన్నెబోయిన శ్రీనివాస్, ఆవనగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గద్వాల,అక్షిత న్యూస్:** పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు అరుణమ్మ ఆదేశాల మేరకు మరియు రాష్ట్రబిజెపి పార్టీ జిల్లా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ అశోక్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలు తక్షణమే అమలు చేయాలనీ, అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేటి దొడ్డి మండల బిజెపి పార్టీ తరఫున వినతిపత్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ,వితంతు, మరియు దివ్యాంగులకు పెన్షన్లు ,కల్యాణ లక్ష్మి పేదల గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల ,పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అలాగే వృద్ధాప్య వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసర పెన్షన్ అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేకమంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థులందరికీ దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేసి ప్రక్రియను వేగ వంతం చేయాలని మనవి చేస్తు న్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వ హించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు.ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. అలాగే నివాస ఆదాయం మరియు కుల ధ్రువీకరణ పత్రాల జారీలు తీవ్ర జాప్యం జరుగుతోంది ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి. అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము. ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. శ్రీపాదరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు అనుశమ్మ అనిమిరెడ్డి , ఓబిసి మండల అధ్యక్షుడు ముంగిలి వీరేష్, బిజెపి నాయకులు టోపీ నాగిరెడ్డి. అంపయ్య, కొండయ్య జమ్మన్న, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# సమాజ గమనాన్ని మార్చేది పాట ఒక్కటే..

◆ **ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రజా వాగ్గేయ కళాకారులు సాంబరాజు యాదగిరి**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** నిద్రపోతున్న సమాజాన్ని తట్టి లేపేది.. సమాజ గమనాన్ని ముందుకు నడిపించేది..... పాట ఒక్కటేనని ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రముఖ ప్రజా వాగ్గేయ కళాకారులు సాంబరాజు యాదగిరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో ప్రజానాట్య మండలి సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు బచ్చలకూర రాంబాబు,బూర్గుల ప్రభాకర్, పఠాన్ మహబూబ్ అలీ,సంధ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ ప్రజా నాట్య మశీడలి 1943 స్థాపించబడి నేటికీ 82 వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు.దేశంలోనే అత్యధిక సాంస్కృతిక బృందాలు,ప్రజా కళా సైన్యం కలిగిన ఏకైక సాంస్కృతిక సంఘాన్ని ప్రజానాట్య మంటున్నారు.కళ కళ కోసం కాదు,కాసుల కోసం కూడా కాదని ఈ కల ప్రజల కోసం,వారి ప్రగతి కోసం అని ప్రజానాట్య మండలి పని చేస్తుందన్నారు.విష సంస్కృతి, మనుధర్మ శాస్త్రం,మతం, మతోన్మా దానికి వ్యతిరేకంగా ప్రజానాట్య మండలి నికరంగా పోరాటం చేస్తుందన్నారు. యువతను చెడు మార్గం పట్టిస్తున్న డ్రగ్స్ కు వ్యతిరేకంగా గళం విప్పుతుందన్నారు.కార్మిక, రైతాంగ,వ్యవసాయ కార్మిక, మహిళ,విద్యార్థి,యువజన సంఘాలకు అండగా ప్రజానాట్య మండలి ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జానపద,వృత్తి కళాకారులు లక్షలాదిగా ఉన్నారని, అటువంటి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు కృషి చేయక పోవడం దురదృష్ట కరమన్నారు.ఈ మహాసభల సందర్భంగా గత మూడు ఏళ్ల కాలంలో వివిధ కారణాల




రీత్యా అమరులైన కళాకారులకు,ప్రజా ఉద్యమ కారులకు, కళాభిమానులకు ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

**ప్రజానాట్యమండలి నూతన జిల్లా కమిటీ ఎన్నిక.....**

ప్రజానాట్య మండలి నూతన సూర్యాపేట జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా బచ్చలకూర రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల వెంకన్నతో పాటు 11 మందితో ఆఫీస్ బేరర్స్,14 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోసూర్యాపేట డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు పిడమర్తి అశోక్ యాతాకుల ప్రవీణ్, శ్రీకోదాడ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జిల్లపెల్లి నరేష్,నందిపాటి సతీష్, సంధ్య,నెమ్మాది మనోజ్, జె.సాయి,తుంగతుర్తి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలేపాక శ్రీను,బూర్గుల ప్రభాకర్,కామల్ల పరమేష్,పఠాన్ మహబూబ్ అలీ, ఎస్.కె సైదులు,మామిడి నాగ సైదులు,బత్తిని రాములు,రాధా, ఐలమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై అధికారుల సత్వర చర్యలు

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణిలో ఫిర్యాదుదారుల ద్వారా వచ్చిన దరఖాస్తులపై సంబంధిత శాఖ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని,వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని,అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా సర్దుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పని సరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేను ఏదో ఒకరోజు ప్రతి కార్యాలయం సందర్శిస్తానని,ఫైల్స్ సరిగా లేకపోయినా,శుభ్రంగా ఉండని కార్యాలయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 41 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 4,డిపిఓ 3, డిఆర్డిఏ 3, మిగిలిన 17 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవి కాగా మొత్తం 68 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సంబంధిత శాఖల దగ్గర ఉన్న పెండింగ్ ఆడిట్ పేరాలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమశీలో జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి,సిపిఓ కిషన్,డిఇఓ అశోక్, సంక్షేమ అధికారులు నర్సింహా రావు,నరసింహ,శంకర్ జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు విఫలం

**ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా.. అనంతరం మెమోరాండం**




**ఆత్మకూర్(ఏం)అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇవ్వడంలో విఫలమైంది రైతులకు రైతు భరోసా,నిరుద్యోగ భృతి,వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు అర్హులకు పింఛన్లు అందజేయాలి, జీవో 22 A వల్ల నష్టపోతున్న బాధితులకు వెంటనే న్యాయం చేయాలి,టీ జీ ఆర్ బి బ్యాంక్ టెక్నికల్ ప్రాబ్లం వల్ల రుణమాఫీ జరగని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తుని అందించాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం..ఈ కార్యక్రమంలో భార తీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,కిసాన్ మోర్చాల జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,పుల్లయ్య గూడెం సర్పంచ్ నరముల రామలింగయ్య, ఆత్మకూరు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబుజా అంజయ్య,ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షుడు మేడి సాగర్, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షుడు పైల ప్రశాంత్,భూత్ అధ్యక్షుడు లోడి వెంకటయ్య,యాస వెంకట్ రెడ్డి,వినోద్,సంఘపాక రాజమల్లు,బిజెపి నాయకులు పరకాల రాంబాబు,యాస శ్రీనివాస్ రెడ్డి,బండి ఉప్పలయ్య,బాబ్బూరి శివలింగం,కందుల సంతోష్, గజ్జెల్లి మధు,భాషబోయిన లింగయ్య, చంద్రమౌళి, నాగరాజు,బాలరాజు,బీజేవైయం నాయకులు సాయి, మహేష్, సూర్య,సాయికుమార్,శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముక్య మంత్రి ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం నుండి వచ్చే పత్రికలలోని కథనాలు, ప్రతిరోజు దిన పత్రికలలో వచ్చే కథనాలపై సమాధానాలు అదే రోజు డిపిఆర్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన భోర్కుటే భీం రావు తనకు ఎలాంటి ఆధారం లేనందున ఫించను మంజూరి గురించి దరఖాస్తు చేసుకున్నారు. కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామ సర్పంచ్ జాదవ్ రాజేందర్ తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించుట గురించి, రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన టేకం బుజంగ్ రావు తనకు గల పట్టా భూమికి తెలంగాణ పాస్ బుక్ జారీ చేయుట గురించి దరఖాస్తు, కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి గ్రామానికి చెందిన బొద్దున కోటేష్ తమ గ్రామంలో గల మీసేవ కేంద్రాన్ని రద్దు చేయుట గురించి దరఖాస్తును, రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన ఎల్కరి సవిత తనకు ఒంటరి మహిళ ఫింఛను మంజూరు గురించి, దహేగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన తనకు నారాయణ తమ గ్రామ సర్పంచ్ గారి భార్య తనను బెదిరిస్తున్నందున వారి పై చర్యలు తీసుకొనుట గురించి, కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన మొదంపురి నాగేష్ తనకు దివ్యాంగుల పింఛను మంజూరి గురించి అర్జి చేసుకున్నారు. కార్యక్రమంలో అర్జిదారులు సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న హోంగార్డులను సత్కరించిన జిల్లా ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖలో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు హోంగార్డులను జిల్లా ఎస్పీ నితికా పంత్ సత్కరించారు. కాగజ్‌నగర్ టౌన్ పోలీస్



స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 1984 బ్యాచ్‌కు చెందిన సూర్యం, 1989 బ్యాచ్‌కు చెందిన బిక్షపతి ఈరోజు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి శాలువా కప్పి ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో దీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించిన సూర్యం, బిక్షపతి చేసిన కృషిని ప్రశంసించారు. సేవాకాలంలో చూపిన క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఆర్ఐ విద్యాసాగర్, ఆర్ ఐ అడ్మిన్ వామనమూర్తి తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు చౌక్ లో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఉదయబాబు, శ్రీనివాస్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ ఆకాష్, వార్డ్ కౌన్సిలర్ చెలివేరి వెంకటేశ్వర్లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారతదేశ చరిత్రలో గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడని కొనియాడారు. ఆయనను ఆంధ్ర ప్రజలు ఎంతో గౌరవంతో గుర్తు చేసుకుంటారని తెలిపారు. గాంధీజీ ఆశయాలను గట్టిగా అనుసరించి అహింసా మార్గంలో పోరాటం చేశారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం, స్వాతంత్ర్య ఉద్యమం, అంటరానితనం నిర్మూలన వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ముక్తా సురేష్, క్లబ్ కోశాధికారి శ్రీధర్, సభ్యులు పాత శ్రీనివాస్, వేణుగోపాల్, కృపాల్, విశాల్, ప్రశాంత్, వెంకన్న, సాయి, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**


**జడ్చర్ల,అక్షిత న్యూస్:** వంట గ్యాస్ సిలిండర్లను ఎవరైనా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమాలకు పాల్పడిన డీలర్ల డీలర్ షిప్పులను రద్దు చేయిస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉంటే వాటిని తనకు పంపాలని కోరారు. ఇరాన్-ఇజ్రాయిల్-అమెరికా యుద్ధ నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడిందని ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో సోమవారం ఆయన వంట గ్యాస్ సిలిండర్ల కొరతపై జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ సిలిండర్లకు కొరత అంటూ ఏమీ లేదని, సిలిండర్లను బుక్ చేసిన వారందరికీ వాటిని సరఫరా చేస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు చెప్పారు. కాగా ముమ్మందు సిలిండర్లు



దొరకడం కష్టమౌతుందన్న ప్రచారంతో ప్రజలు ఒకేసారి సొలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్దకు వచ్చి బారులు తీరుతుండటంతో సిలిండర్లు దొరకడం లేదనే భావన కలుగుతోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అన్ని ఏజెన్సీల వద్ద కూడా ఇవే పరిస్థితులు కనిపించడం తో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని కొంత మంది డీలర్లు వంట గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు కొన్ని తన దృష్టికి వచ్చాయని వెల్లడించారు. ప్రజలు ఇందోళన చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో డీలర్లు ఎవరైనా ఎక్కువ ధరలకు సిలిండర్లు విక్రయిస్తే వారి డీలర్ షిప్పులను రద్దు చేయించడంతో పాటుగా చట్ట ప్రకారంగా వారిపై చర్యలు తీసుకొని తప్పు చేసినట్లుగా తేలిన వారిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. ప్రజలు కూడా సిలిండర్లను బ్లాక్ లో కొనుగోలు చేసినట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన ఆధారాలు తనకు నేరుగా పంపాలని, వాటిని తాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు తీసుకొనేలా చూస్తానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల స్థాయిలో ఉండే రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయిస్ అధికారులు వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

# హెచ్‌టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**- ఎస్.ఈ.ఉత్తమ్ జాడే**



**ఆసిఫాబాద్, బ్యూరో:** వినియోగదారుల హెచ్ టి. 11 కె వి, 33 కె వి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని ఉత్తమ్ జాడే సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆసిఫాబాద్ స్పష్టం చేశారు. దీని వల్ల హెచ్ టి. 11 కె వి, 33 కె వి, ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం, మరింత సరళీకృతం అయ్యిందని చెప్పారు . హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కె వి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కె వి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు.

ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీ జి ఎన్ పి డి సి ఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్ టి దరఖాస్తులు( టీజీ ఐపాస్‌లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (UID) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీ జి ఎన్ పి డి సి ఎల్ యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏ డి ఈ/కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారన్నారు.

దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కె వి, 33 కె వి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని, ఏ డి ఈ/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారని పేర్కొన్నారు. 33 కె వి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లకు కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారని తెలిపారు.

ఇక 33కె వి ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సి ఈ/కమర్షియల్ & ఆర్ ఏ కి/టీ జి ట్రాన్స్కో హైదరాబాద్‌కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుందన్నారు.

11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుందన్నారు. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి ఎస్ ఎం ఎస్ రూపేణా పంపబడుతుందని తెలిపారు. అలాగే 33 కె వి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు. దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.

# భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కళాశాల ఏర్పాటు కోసం తీర్మానం చేయాలి**

**డిగ్రీ కళాశాల నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:** సోమవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిందిలి

ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామ చంద్రయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాందేవ్ బాబాపాల్గొన్నారు



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ మాట్లాడుతూ భువనగిరి జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న కనీసం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని, భువనగిరికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి జన్మించిన గడ్డ , తెలంగాణ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభకు కేంద్రమైన గడ్డ భువనగిరి, జిల్లా ఏర్పడినప్పుడు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసింది నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోని స్వయానా రేవంత్ రెడ్డి భువనగిరి ప్రచారంకి వచ్చినప్పుడు భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చే రెండు సంవత్సరాలు గడుస్తున్నా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తా ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలవపేతం చేస్తామని పాలక ప్రభుత్వాలు ప్రైవేటు విద్యా సంవత్సరం ప్రోత్సహించడం సిగ్గుచేటని, ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ రాక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8500 కోట్లు బకాయిలు పెండింగ్లో ఉన్నాయి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకుండా విద్యార్థులకు చదువు దూరం చేస్తా ఉన్నది, నూతన వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి మార్పు లేదు ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులు స్పందించి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానం చేయాలి దాంతోపాటు డిగ్రీ కళాశాల కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తానము, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ ,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్ నాయక్, నాయకులు భాస్కర్ నాయక్, అమిత్ పాషా,సుందరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం








సందర్శించారు. ఈ సందర్భంగా సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు.

మూల్యాంకనం పారదర్శకంగా, సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు వాల్యుయేషన్ క్యాంపులో పనిచేస్తున్న అధ్యాపకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు

అలాగే సమాధాన పత్రాల మూల్యాంకనంలో నిష్పాక్షికత పాటించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా పేపర్లను మూల్యాంకనం చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య అధికారి శాఖ అధికారులు, క్యాంపు ఇన్‌చార్జ్‌లు వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న అధ్యాపకులు పాల్గొన్నారు.

# పట్ట పగలు భార్యపై భర్త కత్తితో దాడి... తీవ్రగాయాలు

**దాడి అనంతరం పోలీస్ స్టేషన్లో భర్త లొంగుబాటు**

**ఆత్మకూర్‌లో జరిగిన ఘోర ఘటన**





**ఆత్మకూరు (ఎం) అక్షిత న్యూస్:** కుటుంబ కలహాలతో భార్యపై భర్త కత్తితో దాడి చేసి గాయపరచిన ఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగింది. స్థానికుల పూర్తి కథనం మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో నెమలి మంజుల పండ్ల వ్యాపారం చేస్తూ నివాసం ఉంటుంది. ఈమె కూతురు అయిన వెంపటి దేవిని మహబూబాబాద్ కు చెందిన మహేష్ కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి పెళ్లి జరిగి 15 సంవత్సరాలు అయినది.ఒక కూతురు కలదు.కుటుంబ తగాదాలతో వెంపటి దేవి ఆమె కూతురు రేణుకతో తన తల్లి అయిన మంజుల వద్దనే ఉంటూ ఉండడంతో ఎవరు లేని సమయంలో అత్తగారింటికి వచ్చిన మహేష్ ఇంటికి వెళ్దామని వెంపటి దేవిని అడగగా ఆమె ఒప్పుకోకపోవడంతో తన వెంట తెచ్చుకున్న కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో పలుమార్లు దాడి చేయడంతో చేతులకు కాళ్లకు గాయాలయ్యాయి. తదనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సంఘటన స్థలానికి వెళ్ళిన పోలీసులు 108 వాహనంలో తీవ్ర గాయాలైన వెంపటి దేవిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిందితుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ హనుమంతు తెలిపారు..

# రైతులకు కొరత లేకుండా విత్తనాలు, ఎరువుల సరఫరా చేయాలి

**-వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**-డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్కాగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**గద్వాల, అక్షిత ప్రతినిధి:** రైతులకు అవసరమైన విత్తనా లు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్పు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరా లను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు. స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ, ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాల న్నారు. అన్ని విక్రయాలు ఈ - పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు. వ్యవసా య శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, రైతు లకు ఎరువుల కొరత ఏర్పడకుండా క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్ర భుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్య మైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు .అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసా యాధికారి ప్రతాప్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ గోదాములపై సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత బ్యూరో:** మణుగూరు ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా వ్యవస్థపై సివిల్ సప్లై విభాగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సివిల్ సప్లై డీటీ శివకుమార్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం మణుగూరు సింగరేణి గ్యాస్ గోదామును సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్పీసీఎల్ సేల్స్ మేనేజర్ పవన్ కుమార్ సమక్షంలో గోదాములోని స్టాక్, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్లు కస్టమర్లకు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయంపై వివరాలు సేకరించారు. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్లను సమయానికి సరఫరా చేయాలని సంబంధిత సిబ్బందికి సివిల్ సప్లై అధికారులు సూచించారు. అలాగే మణుగూరు పట్టణంలోని పలు గ్యాస్ ఏజెన్సీలను కూడా పరిశీలించి ఆన్‌లైన్ బుకింగ్ ప్రకారం వినియోగదారులకు సరఫరా జరుగుతుందా లేదా అన్న అంశంపై స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించ కుండా డీలర్లు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా సిలిండర్లను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లయితే డీలర్లతో పాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డీటీ శివకుమార్ స్పష్టం చేశారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సమాజంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, సభ్యుడు బట్టు శ్రీనివాస్ రావు లు సోమవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్పూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామధేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులు,



జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజు వాద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 12, 2026 తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఏప్రిల్ 19, 2026న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.